GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 6 | సంచిక : 343 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | సోమవారం : ఆగస్టు-05-2024 | పేజీలు : 3



## గోడ కూలి తొమ్మిది మంది చిన్నారులు మృతి

**టీ మీడియా,ఆగస్టు 4,భోపాల్ :**
గోడ కూలిన ఘటనలో తొమ్మిది మంది చిన్నారులు మృతి చెందిన ఘటన మధ్యప్రదేశ్‌లోని సాగర్ జిల్లా షాజాపూర్‌లో చోటు చేసుకుంది. ఈ ఘటనలో అనేక మంది గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సహాయక చర్యలు చేపట్టి శిథిలాల కింద ఉన్న వారిని బయటకు తీశారు. గాయపడిన వారిని సమీప ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఘటనపై పోలీసులు మాట్లాడుతూ.. ఆలయం గోడ కూలడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలిపారు. ఆదివారం కావడంతో భక్తులు తమ కుటుంబంతో కలిసి ఆలయానికి వచ్చారని అందులో కొంతమంది చిన్నారులు ఆడుకుంటున్న సమయంలో పక్కనే ఉన్న గోడ కూలడంతో అక్కడికక్కడే తొమ్మిది మంది చిన్నారు ప్రాణాలు కోల్పోయారని వెల్లడించారు. ఈ ఘటనపై నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.



## తుదిదశకు చేరుకున్న సహాయకచర్యలు

- 357కి చేరుకున్న మృతుల సంఖ్య.. రాడార్, జీపీఎస్
- సరదా కోసం స్కూటర్లను దొంగలిస్తున్న కోటీశ్వరుడు
- బాధితులకు మానసిక ఆరోగ్యంపై కౌన్సిలింగ్

**టీ మీడియా, ఆగస్టు 4, వయనాడు:**
పశ్చిమ కనుమలలోని 56వేల 800 చదరపు కిలోమీటర్ల ప్రాంతం పర్యావరణపరంగా సున్నితమైనదని కేంద్రం ముసాయిదా నోటిఫికేషన్ విడుదల చేసింది. వయనాడ్‌లో కొండచరియల విధ్వంసానికి గురైన 13 గ్రామాలు కూడా దీని పరిధిలో ఉన్నాయి. మరోవైపు ఈ ఘటనలో సర్వం కోల్పోయిన వారికి మానసికంగా భరోసా కల్పించేందుకు కేరళ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 121 మంది మానసిక నిపుణుల బృందాన్ని వయనాడ్ పంపినట్లు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి వెల్లడించారు. వీరంతా సహాయక శిబిరాలు, ఆస్పత్రుల్లో ఉన్న బాధితులకు మానసిక ఆరోగ్యంపై కౌన్సిలింగ్ ఇవ్వనున్నారు. ముఖ్యంగా వృద్ధులకు, గర్భిణీలకు, చిన్న పిల్లలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారని అధికారులు తెలిపారు.

**కొనసాగుతున్న బలితర్పణ**
ఇక కేరళ రాష్ట్రవ్యాప్తంగా బలితర్పణం కొనసాగుతోంది. తమవారిని కోల్పోయిన బంధువులు లక్షలాదిగా ఒకచోటకు చేరి పిండప్రదానం చేశారు. తిరువననంతపురంలో అర్చకులు వేదమంత్రాల నడుమ లక్షలమంది తమవారికి పిండ సంతర్పణ చేశారు.

## అమెరికాలో బిజీబిజీగా

# సీఎం రేవంత్ అండ్ టీమ్

- పలు కంపెనీలతో ఒప్పందాలు

**టీ మీడియా, ఆగస్టు 4, హైదరాబాద్:**
అమెరికాలోని న్యూయార్క్‌లో సీఎం రేవంత్ బృందానికి ప్రవాస భారతీయులు ఘనస్వాగతం పలికారు. న్యూయార్క్‌లో జరగబోయే కార్యక్రమంలో సీఎం రేవంత్ పాల్గొనబోతున్నారు. 11రోజుల పర్యటనలో భాగంగా అమెరికాలోని పలు నగరాలు సహా దక్షిణ కొరియాలోని సియోల్‌ను సీఎం రేవంత్ రెడ్డి బృందం పర్యటించనుంది. ఆగస్టు 14 వరకు ఈ పర్యటన కొనసాగనుంది. ఎనిమిది రోజులు అమెరికాలో, రెండు రోజులు దక్షిణ కొరియాలో రేవంత్ రెడ్డి అండ్ టీమ్ పర్యటించబోతోంది. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను పెట్టుబడిదారులకు వివరించనున్నారు. ఆదివారం మంత్రి శ్రీధర్ బాబు అమెరికా బయలుదేరివెళ్లగా%ా% సోమవారం మరో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి యూఎస్ వెళ్లబోతున్నారు. వీరిద్దరు సీఎం బృందంతో కలుస్తారు. ఈ పర్యటనలో పలు కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు చేసుకోనుంది. సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పెట్టుబడుల కోసం రేవంత్‌రెడ్డి విదేశాల్లో పర్యటించడం ఇది రెండోసారి.

**న్యూయార్క్, వాషింగ్టన్, డల్లాస్, శాన్ ఫ్రాన్సిస్కో నగరాల్లో పర్యటన**





ఈ నెల తొమ్మిది వరకు న్యూయార్క్, వాషింగ్టన్, డల్లాస్, శాన్ ఫ్రాన్సిస్కో నగరాల్లో పర్యటించి పలువురు పారిశ్రామిక దిగ్గజాలతో సీఎం రేవంత్ భేటీ అవుతారు. అమెరికాలోని ప్రవాస భారతీయులతోనూ సమావేశమవుతారు. ఈ నెల 5న న్యూయార్క్‌లోని కాగ్నిజెంట్, ఆర్సీఎం, టిబిసి, కార్నింగ్, జోయిటస్ సహా పలు సంస్థల ప్రతినిధులతో సీఎం రేవంత్ భేటీ అవుతారు. 6న పెప్సికో, హెచ్‌సిఏ ఉన్నతాధికారులతో సమావేశమైన తరువాత న్యూయార్క్ నుంచి వాషింగ్టన్ వెళతారు.

**ఐటీ కంపెనీల రౌండ్ టేబుల్ సమావేశంలో**
వాషింగ్టన్‌లో ఐటీ సేవల సంస్థలు నిర్వహించే రౌండ్ టేబుల్ సమావేశంలో సీఎం రేవంత్ పాల్గొంటారు. ఇక్కడ ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడితో సమావేశమవుతారు. అనంతరం డల్లాస్‌కు వెళ్తారు. ఈ నెల 7న ఛార్లెస్ స్క్వాబ్ హెడ్, మహాత్మాగాంధీ మెమోరియల్ ప్లాజాను సందర్శిస్తారు. 8న కాలిఫోర్నియాలో ట్రినెట్ సీఈఓ, ఆరమ్, ఆమ్జెన్, రెనెసాస్, అమాట్ సంస్థల ప్రతినిధులతో సమావేశమవుతారు. సెలెక్ట్ టెక్ యూనికార్న్స్ ప్రతినిధులతో మాట్లాడతారు. సెమీ కండక్టర్ రంగానికి చెందిన పలు సంస్థలతో రౌండ్ టేబుల్ భేటీలోనూ సీఎం రేవంత్ పాల్గొంటారు. ఈ నెల 9న గూగుల్ సీనియర్ ప్రతినిధులతో సిఎం రేవంత్ భేటీ ఉండనుంది. స్టాన్ ఫోర్డ్ బయోడిజైన్ సెంటర్‌ను సీఎం రేవంత్ సందర్శిస్తారు. అమెజాన్ వైస్ ప్రెసిడెంట్, జెడ్ స్కేలర్ సీఈఓ, ఎనోవిక్స్, మోనార్క్ ట్రాక్టర్స్, థెర్మోఫిషర్ సైంటిఫిక్ ప్రతినిధులను సీఎం రేవంత్ కలుస్తారు. ఈ నెల 10న అమెరికా నుంచి బయలుదేరి 11న దక్షిణ కొరియా సియోల్‌కు చేరుకుంటారు. 12న సియోల్‌లో యూయూ ఫార్మా, కొరియన్ ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్స్ ఇండస్ట్రీ, ఎల్ఎస్ హెూల్డింగ్స్, హ్యుందాయ్ మోటార్స్ ప్రతినిధులు సహా ఆ దేశ ఉన్నతాధికారులతో భేటీ అవుతారు. 13న హాన్ రివర్ ప్రాజెక్టుపై డిప్యూటీ మేయర్ జూ యంగ్ టాయ్తోతో సీఎం భేటీ ఉంటుంది. 14న రేవంత్ బృందం హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం అవుతుంది. దక్షిణ కొరియా పర్యటనలో సామ్‌సంగ్, ఎల్జీ సంస్థల ప్రతినిధులతోనూ ముఖ్యమంత్రి బృందం చర్చలు జరపనుంది. అమెరికా పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌కు కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. పెట్టుబడుల ఆకర్షణలో రేవంత్ విజయం సాధించాలని ఆకాంక్షించారు. పార్టీలకతీతంగా తెలంగాణ అభివృద్ధి ముఖ్యమన్నారు కేటీఆర్.

## హయ్యర్ పెన్షన్ సమస్యలను తక్షణం పరిష్కరించాలి

- ఎఐఆర్‌డబ్ల్యుఎఫ్ జాతీయ కార్యదర్శి విఎస్ రావు

**టీ మీడియా,ఆగస్టు 4,కర్నూలు :**



హయ్యర్ పెన్షన్ వాటా రాబట్టుకోవడానికి సంఘటితంగా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్ జాతీయ కార్యదర్శి, తెలంగాణ ఆర్‌టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విఎస్ రావు డిమాండ్ చేశారు. ఎంప్లాయిస్ పెన్షన్ పథకం 1995లో సుప్రీంకోర్టు తీర్పు అమలు మేరకు ప్రభుత్వం హయ్యర్ పెన్షన్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. 'సుప్రీంకోర్టు తీర్పు అమలు హయ్యర్ పెన్షన్ సమస్యలు' అనే అంశంపై కర్నూలు కార్మిక కర్షక భవన్లో ఆదివారం రాష్ట్ర ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర కోశాధికారి జె దివాకర్ అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన విఎస్ రావు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ లక్షలాదిమంది హైయర్ పెన్షన్ పొందడానికి అనేక ఆటంకాలున్నాయని, వీటిని పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఇపిఎఫ్ఒ తీవ్రమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తోందని అన్నారు. అస్తవ్యస్త విధానాల కారణంగా కొంతమంది సకాలంలో దరఖాస్తు చేసుకోలేక హయ్యర్ పెన్షన్ అవకాశాన్ని కోల్పోయారని తెలిపారు. ప్రభుత్వాలు చిత్తశుద్ధితో ఉద్యోగుల, కార్మికుల సమస్యల పరిష్కార దిశగా వ్యవహరించడంలేదని అన్నారు. ఎస్‌డబ్ల్యుఎఫ్ ఇప్పటికే అనేక అంశాలను ఇపిఎఫ్ఒ ప్రాంతీయ కార్యాలయాలు, కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లిందన్నారు. హయ్యర్ పెన్షన్ పొందడానికి, న్యాయంగా రావలసిన వాటా రాబట్టుకోవడానికి సంఘటితంగా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సదస్సులో రాష్ట్ర ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అయ్యప్పరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాలు హక్కుగా ఉద్యోగ కార్మికుల చెల్లించాల్సింది పోయి, అనేక అడ్డంకులను సృష్టించడాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలని విజ్ఞప్తి చేశారు. రూ. లక్షల కోట్లు పోగుబడిన పెన్షన్ నిధులను కేంద్ర ప్రభుత్వం దారి మళ్లించి షేర్ మార్కెట్లో పెట్టి వ్యాపారం చేయడం దారుణమన్నారు. ఈ సదస్సులో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి అంజి బాబు, ఎస్‌డబ్ల్యుఎఫ్ జిల్లా కార్యదర్శి విఎస్ రాయుడు, జిల్లా నాయకులు కెసి.శేఖర్, బి.నాగరాజు, ఎ. దేవరాజు, ఎస్.హనుమంత ఆర్‌టిసి రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు జి శ్రీనివాసులు, ఎస్ఎస్ రావు, ఎస్ సాంసన్, రిటైర్డ్ పేపర్ మిల్లు యూనియన్ నాయకులు రామాంజనేయులు, గ్లాస్ ఫ్యాక్టరీ రిటైర్డ్ యూనియన్ నాయకులు కె సుధాకరప్ప, కర్నూలు, నంద్యాల,అనంతపురం జిల్లా పెన్షనర్లు, ఉద్యోగులు పాల్గన్నారు.

# సీఎం చంద్రబాబు ఎంట్రీతో మెరిసిన మంగళగిరి

- తరలివచ్చిన మహిళలు, దివ్యాంగులు

**టీ మీడియా, ఆగస్టు 4,మంగళగిరి:**
రూల్స్ పాస్ చేయడమే కాదు బాసూ.. పాటించడమూ తెలుసంటున్నారు సీఎం చంద్రబాబు. ప్రజా ప్రతినిధులందరూ ప్రజల్లో ఉండాలని ప్రతి ఒక్కరికి సీరియస్‌గా చెప్పిన బాబు.. తానూ ఆ విషయాన్ని సీరియస్‌గానే తీసుకున్నారు. అందిరిలా నేను, అందరితో నేను అన్నట్లు.. మంగళగిరిలో ఉన్న పార్టీ కేంద్ర కార్యాలయానికి చంద్రబాబు వెళ్లడంతో.. మంగళగిరి ఒక్కసారిగా మెరిసింది. పార్టీ నేతలకు పండగొచ్చినట్లైంది. సామాన్యులకు కొండంత అండ దొరికినట్లైంది.ఏపీలో బౌన్స్ బ్యాక్ అయిన చంద్రబాబు.. జెడ్ స్పీడ్‌తో దూసుకెళ్తున్నారు. ట్రెండ్ ఫాలో అవడమూ తెలుసు.. సెట్ చేయడమూ తెలుసంటూ ఫుల్ జోష్‌లో ఉన్నారు. పాలనలో తనదైన మార్క్ చూపిస్తున్నారు. ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రతి ప్రజాప్రతినిధి ఖచ్చితంగా ప్రజల్లో ఉండాలి. వారి సమస్యలను నేరుగా తెలుసుకోవాలని చెప్పిన బాబు.. తానూ ఆ విషయాన్ని తూచా తప్పకుండా ఫాలో అవుతున్నారు. సీఎం అయ్యిండీ, ఫుల్ బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికీ.. ప్రజల కోసం ఒకరోజు అంటూ ముందుకు కదిలారు. మంగళగిరి కేంద్ర కార్యాలయంలో ప్రజలతో చంద్రబాబు మమేకమయ్యారు.సీఎం చంద్రబాబు మంగళగిరి ఎంటర్ అవ్వగానే ఘనస్వాగతం లభించింది. పార్టీ



కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున చేరుకుని ఆయనకు గ్రాండ్ వెల్‌కమ్ చెప్పారు. ఇక మంగళగిరి పార్టీ ఆఫీసుకు చేరుకున్న ఆయన%ా% దాదాపు మూడు గంటలు నిల్చుని ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. తనను కలవడానికి వచ్చిన ప్రతిఒక్కరితోనూ మాట్లాడారు. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించారు. వారి సాధకబాధకాలను సీఎం పంచుకున్నారు.వైసీపీ నేతలపై చంద్రబాబుకు పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందాయి. భూ సమస్యలంటూ కొందరు, అక్రమ కేసులంటూ మరికొందరు చంద్రబాబును కలిసి వినతిపత్రాలు అందజేశారు. మరోవైపు ఆరోగ్య సమస్యలంటూ మరికొందరు సీఎంను కలిశారు. ఆర్థికంగా చితికిపోయిన తమకు వైద్యం అందించాల్సిందిగా వేడుకున్నారు. అయితే ప్రభుత్వం అండగా ఉంటుందని%ా% ప్రతి పైసా పార్టీ భరిస్తుందని చంద్రబాబు వారికి చెప్పడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి.విరాళాలు కూడా పెద్ద ఎత్తున అందాయి. చంద్రబాబును కలిసి పలువురు దాతలు చెక్కులు, బంగారం, నగదు రూపంలో%ా% రాజధాని, అన్నాక్యాంటీన్ల కోసం విరాళాలు అందజేశారు. కంకిపాడుకు చెందిన ఓ రైతు రాజధాని నిర్మాణం కోసం 10 లక్షల రూపాయలు అందజేస్తే%ా% విజయవాడకు చెందిన మాణిక్యమ్మ అనే ఓ వృద్ధురాలు తన చేతికున్న గాజును తీసి అన్నా క్యాంటీన్ల కోసం విరాళంగా ఇచ్చేసింది. వీరితో పాటు చాలా మంది రాష్ట్రాభివృద్ధిని కాంక్షిస్తూ తమకు తోచినంత సాయం అందజేశారు.ఇటు కార్యకర్తలు, పార్టీ నేతల్లోనూ జోష్ నింపారు చంద్రబాబు. ప్రతిఒక్క కార్యకర్తను ఆప్యాయంగా పలకరించారు. ఎవరైతే ప్రజల వెంట ఉండారో వారికే పార్టీలో మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. చేసిన మంచి ఎప్పటికీ గుర్తుండిపోతుందన్న ఆయన%ా% ప్రతిఒక్కరూ బాధ్యతతో ముందుకెళ్లాలని సూచించారు. మొత్తంగా%ా%పార్టీ కేంద్ర కార్యాలయంలో రోజుకో మంత్రి లేదా సీనియర్ నేత అందుబాటులో ఉండాలని రూల్ పెట్టిన చంద్రబాబు.. అందులో భాగంగానే తనవంతుగా వెళ్లి ప్రజలను కలిశారు. విరాళాలతో పాటు పెద్ద ఎత్తును ఫిర్యాదులను స్వీకరించారు.

## పర్యావరణ శాఖ వద్దకు పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు

- అనుమతుల కోసం ప్రతిపాదన
- జెన్‌కో ఎమ్‌డి చక్రధర్‌బాబు

**టీ మీడియా, ఆగస్టు 4,అమరావతి బ్యూరో :**



ఎగువ సీలేరు వద్ద 1350 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టును ఏర్పాటు చేసేందుకు అవసరమైన అనుమతుల కోసం కేంద్ర అటవీ పర్యావరణ శాఖకు ప్రతిపాదనలు పంపినట్లు జెన్‌కో ఎమ్‌డి కెవిఎన్ చక్రధర్‌బాబు వెల్లడించారు. కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ నిపుణుల కమిటీ నుంచి ఈ ప్రతిపాదనలు వెళ్లాయని చెప్పారు. రాష్ట్ర గరిష్ట విద్యుత్ డిమాండ్‌ను అందుకోవడంలో ఈ ప్రాజెక్టు కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్టుపై జెన్‌కో అధికారులతో వర్చువల్‌గా శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన అమలు చేసేందుకు ముందస్తుగా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను చక్రధర్‌బాబు ఆదేశించారు. ప్రాజెక్టు వ్యయం దాదాపు రూ.7,380 కోట్లుగా అంచనా వేసినట్లు తెలిపారు. పీక్ అవర్స్‌లో ప్రతిరోజూ 10 మిలియన్ యూనిట్లు అందుబాటులో ఉంటుందన్నారు. ఈ ప్రాజెక్టు దేశంలోనే అత్యుత్తమ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల్లో ఒకటిగా నిలిపేందుకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకోవాలని సూచించారు. ఈ ప్రాజెక్టు చుట్టుపక్కల గ్రామాల్లో విద్య, ఆరోగ్య సంరక్షణ, మౌలిక సదుపాయాలకు సంబంధించి వివిధ చర్యలు, ప్రాజెక్టు నిర్వహణ, నిర్మాణ సమయంలో పర్యావరణ నిర్వహణ ప్రణాళికల కోసం కేటాయించిన బడ్జెట్ వివరాలు, పర్యావరణ అధ్యయనాలు, అటవీభూమి క్లియరెన్స్ వంటి అంశాలపై నిపుణుల కమిటీ అంచనా వేసిందన్నారు.2030 నాటికి కేంద్ర ప్రభుత్వం 500 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను స్థాపించేలా, 2070 నాటికి సున్నా ఉద్గారాలను సాధించేలా లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ఈ లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్ర విద్యుత్ సంస్థలు సౌర, పవన వంటి పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టు ద్వారా విద్యుదుత్పత్తి చేస్తున్నాయని తెలిపారు. రాష్ట్రంలో నిర్దిష్ట టైం బ్లాక్‌లలో మార్కెట్‌లో విద్యుత్ కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. ఈ ప్రాజెక్టు అమల్లోకి వస్తే కొనుగోలు అడ్డంకిని సరిచేయొచ్చని చెప్పారు. ఈ సమావేశంలో జెన్‌కో హైడల్ డైరెక్టరు ఎం సుజయ కుమార్, చీఫ్ ఇంజినీర్లు వై కోటేశ్వరరావు, జిఎం వాసుదేవరావు, ఎస్ఇలు పి రవీంద్రారెడ్డి, ఎల్ స్వామి నాయుడు, బి చంద్రశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మెసాగ్టార్ చిరంజీవి, రామ్‌చరణ్‌లు రూ. కోటి విరాళం

**టీ మీడియా,ఆగస్టు 4,హైదరాబాద్ :**
కేరళలోని వయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగిపడిన ఘటనలో అనేక మంది ప్రాణాలు కోల్పోగా, పలువురు నిరాశ్రయులయ్యారు. బాధితులకు సాయం అందించేందుకు పలువురు సినీ హీరోలు ముందుకువస్తున్నారు. తాజాగా మెగాస్టార్ చిరంజీవి, ఆయన కుమారుడు రామ్ చరణ్ సయుక్తంగా కేరళ సిఎం రిలీఫ్ ఫండ్‌కు కోటి రూపాయిలు విరాళం ప్రకటించారు. వయనాడ్ విపత్తుపై ఆయన ట్వీట్ చేశారు. "ఈ విషాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి విషయంలో నా గుండె తరక్కుపోతోంది. ఈ బాధ నుండి వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా " అని పేర్కొన్నారు. అల్లు అర్జున్ కూడా కేరళ సిఎం రిలీఫ్ ఫండ్‌కు రూ. 24 లక్షలు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే దక్షిణాది హీరోలు మమ్ముట్టి, ఆయన కుమారుడు దుల్కర్ సల్మాన్, ఫహాద్ ఫాజిల్-నజ్రియా దంపతులు, సూర్య, జ్యోతిక దంపతులు, నయనతార,విగ్నేష్ శివన్ దంపతులు, కార్తీ, విక్రమ్, కమల్‌హాసన్, హీరోయిన్ రష్మిక విరాళాలను ప్రకటించారు.

## ఇక నుంచి వేగంగా సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల మంజూరు

- జాప్యం లేకుండా చర్యలు చేపడతాం
- రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- నేలకొండపల్లి, కూసుమంచి మండలాల్లో 201మందికి రూ.84.53లక్షల మేరకు లబ్ధి

**టీ మీడియా, ఆగష్టు4,కూసుమంచి/నేలకొండపల్లి:**
పేదల ఆరోగ్య భద్రతే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. నేలకొండపల్లి మండలం గువ్వలగూడెంలో 140మందికి రూ.38.33లక్షలు, కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో 161మందికి రూ.46.20లక్షలు మొత్తం రూ.84.53లక్షల విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... పేదల ఆరోగ్యానికి ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా తమ ప్రభుత్వం వచ్చిన కొద్దికాలంలోనే ఆరోగ్యశ్రీని విజయవంతంగా అమలు చేస్తోందని అన్నారు. ఇంకా ఇలా సీఎంఆర్‌ఎఫ్ ద్వారా ఆర్థిక భరోసాను అందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం పేదల వైద్యానికి కూడా దబ్బులు వెచ్చించలేదని, తాము నిధులు కేటాయించి మంజూరు చేయిస్తున్నామని అన్నారు. ఇకపై జాప్యం నెలకొనకుండా సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను రోగి దరఖాస్తు చేసుకున్న నెలరోజుల్లోపే చెక్కు మంజూరయ్యేలా ప్రణాళిక రూపొందిస్తామని ప్రకటించారు.

విపక్షానిది అవివేకం కాంగ్రెస్ వచ్చింది నీటి, కరెంట్ కష్టాలు వచ్చాయంటూ విపక్ష బీఆర్ఎస్ నాయకులు విమర్శించారని, కాంగ్రెస్



ప్రభుత్వం వచ్చాక వర్షాలు పుష్కలంగా కురిసి ప్రాజెక్టులన్నీ నిండాయన్న సంగతి గ్రహించకపోవడం వారి అవివేకానికి నిదర్శనమని అన్నారు. కరెంట్ కోతల ఊసే లేకుండా చేశామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో..లి మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, కూసుమంచి, నేలకొండపల్లి ఎంపీపీలు బాణోతు శ్రీనివాస్, వజ్జా రమ్య, మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, కాంగ్రెస్ మండలాధ్యక్షులు మట్టె గురవయ్య, నాయకులు శాఖమూరి రమేష్, మంకెన వాసు, కొడాలి గోవిందరావు, ఎంపీటీసీ వంగూరి ఉష, చంద్రశేఖర్, బోయిన వేణు, పెంద్ర అంజయ్య, రాం రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కాశ్మీర్‌లో కుండపోత

### జాతీయ రహదారి మూసివేత

**టీ మీడియా,ఆగస్టు 4,శ్రీనగర్ :**
జమ్ముకాశ్మీర్‌లోని గండెర్‌బాల్ జిల్లాలో కుండపోత వర్షాలు కురిసాయి. ఈ వర్షాల కారణంగా సంభవించిన భారీ వరదలకు ధ్వంసమైన శ్రీనగర్-లేహ్ జాతీయ రహదారి మూసివేస్తున్నట్లు అధికారులు ఆదివారం తెలిపారు. 'గండెర్‌బాల్ జిల్లాలో కచేర్వాన్ వద్ద రహదారి ధ్వంసమైన కారణంగా తదుపరి నోటీసు ఇచ్చే వరకూ శ్రీనగర్-లేహ్ జాతీయ రహదారిపై ట్రాఫిక్ నిలిపివేస్తున్నాం' అని ట్రాఫిక్ కంట్రోల్ రూమ్‌కు చెందిన అధికారులు తెలిపారు. కుండపోతగా వర్షాల కారణంగానే రహదారి ధ్వంసమయిందని చెప్పారు. ఈ వర్షాలకు నివాస గృహాలతో సహ అనేక భవనాలు దెబ్బతిన్నాయని ఒక పోలీసు అధికారి తెలిపారు. అవసరమైన వారికి సహాయం అందించడం కోసం అధికారులు క్షేత్రస్థాయిలో సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కాగా, ఈ జాతీయ రహదారి మూసివేయడంతో లడఖ్ కేంద్రపాలిత ప్రాంతానికి, కాశ్మీర్ లోయకు మధ్య సంబంధాలు తెగిపోయాయి. అలాగే, అమర్‌నాథ్ యాత్ర కోసం ఏర్పాటు చేసిన బల్తాల్ బేస్ క్యాంప్ కూడా అందుబాటులో లేకుండా పోయింది.

# ప్రతిపక్షాల విమర్శలను తిప్పి కొట్టాలి

- జిల్లా సోషల్ మీడియా సమీక్ష సమావేశంలో తీర్మానం

**టీ మీడియా, ఆగస్టు 4, వనపర్తి బ్యూరో :**
వనపర్తి రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ పట్టేం ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ అధ్యక్షుడు ఎం.దేవన్న యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా సోషల్ మీడియా సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశంలో మాట్లాడుతూ దేశ రక్షణ కోసం సైనికులు ఏ మాదిరిగా కష్టపడుతున్నారో ఆ విధంగా కాంగ్రెస్ పార్టీ కోసం సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ కూడా పార్టీ ప్రతిష్టను పెంచడం కోసం అంత కష్టపడడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ చాలా కష్టపడ్డారని స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి టిపిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్




రెడ్డి చెప్పిన విషయాన్ని గుర్తు చేస్తు, సోషల్ మీడియా పై పంచుకున్న నమ్మకాన్ని ఇంకా పెంచే విధంగా కష్టపడాలని తెలియజేశారు. సోషల్ మీడియాలో కీలకమైన వాట్సప్, ట్విట్టర్ ఎక్స్, ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్, వంటి యాప్లను నిరంతరం సద్వినియోగం చేసుకొని పార్టీ సంక్షేమ పథకాలను ప్రతి గ్రామానికి ప్రతి ఒక్కరికి తెలియజేసే విధంగా సోషల్ మీడియా పనిచేయాలని సూచించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కో-కోఆర్డినేటర్ పాతపల్లి చంద్రశేఖర్, అసెంబ్లీ కోఆర్డినేటర్ ద్వారాపోగు వెంకటేష్, అసెంబ్లీ కో- కోఆర్డినేటర్ గద్దం వినోద్, పెద్దమందడి గట్టు రాజు, పెబ్బేరు శ్రీకాంత్, శ్రీరంగాపురం సోప్పరి రమేష్, గోపాల్పేట ప్రవీణ్ కుమార్,చిన్నంబాయి జగదీష్, పానగల్ రాజు,ఖిల్లా గణపురం కోఆర్డినేటర్ సయ్యద్ రెహ్మద్, పెద్దమందరి కో కోఆర్డినేటర్ మల్లేష్, కోఆర్డినేటర్స్ పాల్గొనడం జరిగింది.

## పినపాక బ్రిడ్జి పొంచి ఉన్న ప్రమాదం

- వాహనాలు నెట్టుకుంటున్న వైనం

**టి మీడియా,ఆగస్టు 4, వైరా ప్రతినిధి:**
ఖమ్మం జిల్లా వైరా మండలం స్టేజి పినపాక బ్రిడ్జి ప్రధాన రహదారి రోజు వందలాది వాహనాలు పయనిస్తూ ఉంటాయి బ్రిడ్జిపై పూర్తిస్థాయిలో ఎక్కడపడితే అక్కడ గుంతల ప్రమాదకరంగా మారాయి ఇదే బ్రిడ్జి పైన మంత్రులు ఎమ్మెల్యేలు పర్యటిస్తూ ఉంటారు కానీ ఆర్ అండ్ బి అధికారులు ఎందుకంత నిర్లక్ష్యం ఆర్ అండ్ బి అధికారులు ఎక్కడ విధులు నిర్వహిస్తున్నారు అనేది ప్రజలు సూటిగా ప్రశ్నిస్తున్నారు కానీ అధికారులు నిమ్మక నిరెత్తినట్టుగా వ్యవహరించడం సూచనీయం బ్రిడ్జి పైన వచ్చే వాహనాలు గుంతల్లో ఇరుక్కుపోవడం వాహనంలో ప్రయాణిస్తున్న వారు సైతం దిగి నెట్టుకునే పరిస్థితి ఏర్పడింది దీని వలన వెనుక నుంచి వాహనాలు తరచుగా ప్రమాదంలో జరుగుతున్నాయి ఇప్పటికైనా వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఇట్టి పరిష్కారాన్ని త్వరితగతిన సమస్యపై పూర్తి స్థాయిలో ఆర్ అండ్ బి అధికారులకు దృష్టి తీసుకెళ్లి మరో నూతన బ్రిడ్జి ఓ.ఒరవడికకు శ్రీకారం చుడతారని స్థానిక ప్రజలు వేడుకుంటున్నారు,



## సత్యాగ్రహ దీక్షను అడ్డుకోవడం సరికాదు

- క్వాటర్స్ పోరాట పక్ష నాయకుడు తోట వేణు డిమాండ్

**టీ మీడియా,ఆగస్ట్ 4,గోదావరిఖని :**
గోదావరిఖని లక్ష్మీనగర్ అభివృద్ధి పనులలో భాగంగా సింగరేణి 82 క్వార్టర్ల తొలగింపు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సింగరేణి కార్మిక కుటుంబాలు గత కొంతకాలంగా అనేక ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. ఈ క్రమంలో ఆదివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో క్వార్టర్స్ బాధితులు



"సత్యాగ్ర దీక్ష" అనే నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. దీనికి అనుమతి లేదంటూ పోలీసులు జోక్యం చేసుకొని ఆందోళనకారులను అడ్డుకున్నారు. పోరాటపక్ష నాయకుడు తోట వేణు మాట్లాడుతూ... తాను నాలుగు రోజుల క్రితమే మీ సేవలో చలానా కట్టి పర్మిషన్ కోసం దరఖాస్తు చేసుకున్నానని, పోలీసులు,అధికార పార్టీ అడుగులకు మడుగులో ఉద్దేశపూర్వకంగానే అనుమతిపై జాప్యం చేశారని ఆరోపించారు. పోలీసులు తన అనుమతి దరఖాస్తు పై ఏ నిర్ణయం తీసుకోకుంటే, తాను హైకోర్టును ఆశ్రయిస్తానని తోటవేణు తెలిపారు. దీక్షా కార్యక్రమం వాయిదా వేసిన అనంతరం మౌన ప్రదర్శనగా నిరసనకారులు అక్కడి నుండి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో మాదాసు లక్ష్మయ్య,పోతరాజు, భాస్కర్,నరసింహారాజు, రమేష్,శంకర్,శ్రీనివాస్, జావేద్,దేవా వెంకటేష్, కిరణ్ జీ,పాషా,ఠాగూర్, దబ్బెట సతీష్, కుమారస్వామి, వెంకటేశ్వర్లు, శ్యామ్ రామస్వామి,తదితరులు పాల్గొన్నారు.

## 'ఇంపాక్ట్' శిక్షణకు హాజరైన మేజిక్ రాజా

**టీ మీడియా, ఆగస్టు 4, గోదావరిఖని ప్రతినిధి:**
ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ నిర్వహణలో ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ గంపా నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో హైదరాబాద్ హరిహర కళాభవన్ లో ఈనెల 1, 2, 3 తేదీలలో మూడు రోజులపాటు జరిగిన వ్యక్తిత్వ వికాస శిక్షణా తరగతులకు స్థానిక మోటివేషనల్ స్పీకర్ మేజిక్ రాజా శనివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రముఖ వ్యక్తిత్వవికాస నిపుణులు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, వండర్ బుక్ ఆఫ్ వరల్డ్



రికార్డ్ హోల్డర్, మాస్టర్ స్టోరీ టెల్లర్ చొక్కాపు వెంకటరమణ తాను తయారుచేసిన పర్సనాలిటీ డెవలప్మెంట్ ట్రైనర్స్ కు పనికొచ్చే మోటివేషన్ కార్డుల సెట్ 'కథాకేళి'ని రాజాకు బహూకరించారు. కాలిగ్రఫీ, మోటివేషన్, మెమరీ టెక్నిక్స్ పై పుస్తకం రాసిన ట్రైనర్ మన్నెం రామారావు కలిసి తాను కాలిగ్రఫీ నేర్చుకున్న కాలంలో తిరుపతిలో రాజా మోటివేషన్ క్లాసులకు అటెండ్ అయ్యానని, అవి తనకు ఎంతో స్ఫూర్తినిచ్చాయని అన్నారు. ఈ శిక్షణా తరగతులలో అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్, బాల లత, రామ్ జలదుర్గం, శ్రీపాద రామ్, వేణు భగవాన్, గంప నాగేశ్వర్ రావు, సుకుమార్, అమోగ్ దేశపతి తదితరుల ప్రసంగాలు తనకెంతో ప్రేరణ కలిగించాయని రాజా తెలిపారు.



## జెకె సిటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోకేలేరు వాగు వద్ద మట్టి తొలగింపు

- కొనసాగుతున్న రవాణా సౌకర్యం

**టీ.మీడియా.ఆగస్టు4.చింతూరు:**
చింతూరు విఆర్ పురం రెండు మండలాలకు మధ్య ఉన్న సోకులేరు వాగు పై గత వరదల కారణంగా రోడ్డుపై సుమారు ఆరు అడుగుల ఇసుక మేట వేయడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. కోడేరు నరసింగపేట, ముకునూరు, ఉలుమూరు తదితర గ్రామాల ప్రజలు సోకులేరు వద్ద మట్టిని తొలగించి రవాణా సౌకర్యం కలిగించాలని స్థానిక ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ కు సమాచారం ఇవ్వడంతో జెకె సిటీ ట్రస్ట్ సిబ్బందిని జెసిబిని తక్షణమే సోకులేరు వద్దకు పంపి ఆరు అడుగుల మేట వేసిన ఇసుక ను రెండు గంటలు పైగా జెసిబి తో ఇసుక మేటనూ తొలగించడం జరిగింది. రవాణా సౌకర్యం కల్పించడంపై స్థానికులు జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ను అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెకె సిటీ ట్రస్ట్ సభ్యులు ఎస్కే షాజహాన్, ఎండి అబ్రార్, షారుక్, ఆబిద్ తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా అమ్మవారికి బోనాల సమర్పణ

**టీ మీడియా,ఆగస్టు 4, పెద్ద దోర్నాల :**
పెద్ద దోర్నాల, మండలంలోని ఐనముక్కల గ్రామంలో గణపతి దేవాలయంలో గణనాథునికి అదేవిధంగా అంజేనేయస్వామి, పోలేరమ్మ, అంకాళమ్మ విగ్రహ ప్రతిష్టా రెండవ వార్షికోత్సవ వేడుకలను శనివారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఆయా ఆలయాల్లో ఆలయ



అర్చకులు కాకర్ల లక్ష్మీప్రసాద్ శర్మ పర్యవేక్షణలో వేదపండితులు గణపతికి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు పెద్దసంఖ్యల్లో అమ్మవారికి బోనాలతో తరలివెళ్లి నైవేద్యాలు సమర్పించారు. వానలు బాగా కురవాలని, గ్రామంలో ఎలాంటి వ్యాధులు లేకుండా సుఖ శాంతులతో ఉండేలా దీవించాలని కోరుతూ మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అన్నసంతర్పణ చేశారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు చిట్యాల రామకృష్ణారెడ్డి, గొల్మారు శేఖర్రెడ్డి, వెంకటరామిరెడ్డి, ఆదినారాయణ, జంగిలి పిచ్చయ్య, యక్కంటి లింగారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, కోటిరెడ్డి పాల్గొన్నారు.

## జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు

**టీ మీడియా, ఆగస్టు 4, వనపర్తి బ్యూరో :**
సృష్టిలో మధురమైనది స్నేహం. ప్రేమకు ఆలవాలం స్నేహం. సంతృప్తికి నిలయం, త్యాగానికి ప్రతిరూపం స్నేహం. ఎల్లలు, అవధులు, పరిమితులు లేనిదే స్నేహం ప్రపంచ స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఘనంగా ఫ్రెండ్షిప్ డే వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు



ఒకరికి ఒకరు రక్షాబంధన్ కట్టి తమ స్నేహాన్ని చాటుకొని ప్రపంచంలో స్నేహబంధం అనేది గొప్పదని స్వీట్లు పంచుకున్నారు. జిల్లా ప్రెస్ క్లబ్ కమిటీ తరపున జిల్లా ప్రజలందరికీ స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అంబటి స్వామి, సలహాదారులు డాక్టర్ పూరి సురేష్ శెట్టి, కోశాధికారి రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు డి. రవిప్రసాద్, కే ఆంజనేయులు,కే హుస్సేన్, కార్యదర్శులు కే శేఖర్, సంతోష్ యాదవ్, బుద్ధారం రవి కుమార్, గంధం రవికుమార్, బాలరాజు , సురేష్ ,బంకల రవీందర్, సుగుర్ రమేష్, మహమ్మద్ జియా తదితరులు పాల్గొని జిల్లా ప్రజలకు స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## ఉన్నతమైన విలువలు అలవర్చుకోవాలి

**టీ మీడియా, ఆగస్టు 4, గోదావరిఖని ప్రతినిధి:**
ప్రతి విద్యార్థి ఉన్నతమైన విలువలను, క్రమశిక్షణ, నడవడికతో ముందుకు వెళ్లాలని ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు అన్నారు. ఎన్టిపిసి పర్మినెంట్ టౌన్ షిప్ లోని శ్రీ చైతన్య ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు నాయకత్వ బాధ్యతలను అప్పగించారు. పాఠశాలలో ప్రతిభ కనబరిచిన ఆయా విద్యార్థులను ఎంపిక చేసి పాఠశాల హెడ్ గర్ల్, హెడ్ బాయ్ గా ఎంపిక చేసి వారికి బ్యాడ్జీలను ప్రధానం చేశారు.




విద్యా సంవత్సరంలో ప్రతి విద్యార్థి హెడ్ గర్ల్ హెడ్ బాయ్ గా బ్యాడ్జీలను స్వీకరించాలని అన్నారు. అనంతరం ఎంపిక చేసిన విద్యార్థులకు ఎన్ టి పి సి ఈ డి చేతుల మీదుగా బ్యాడ్జీలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి అధికారులు బిజోయ్ కుమార్ సికాదర్, సిఐఎస్ఎఫ్ కమాండెంట్ యోగేష్ పరమార్, పాఠశాల ప్రిన్సిపల్ ఉదయ్ కుమార్ వైస్ ప్రిన్సిపల్ నమ్రత,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నరేంద్ర కుమార్, డీన్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు పంపిణీ

**టీ మీడియా ఆగస్టు 4 గోదావరిఖని ప్రతినిధి:**
గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు ఆదివారం లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి ఆధ్వర్యంలో ఆదివారం పండ్లు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ సభ్యులు గుంత వినోద్ సేవ చేయాలనే దృక్పథంతో వారి దంపతులు మిల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా అల్పాహారం బాలింతలకు పండ్లు అడ్డగుంటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని కేంద్రానికి బెడ్స్ కు సంబంధించిన పరుపులు



పంపిణీ చేశారు. అదేవిధంగా కరీంనగర్ ఆశాజ్యోతి కేర్ అండ్ సపోర్ట్ కేంద్రానికి కేంద్రంలోని హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా లయన్ వేల్పూరి సంపత్ రావు, లైన్స్ క్లబ్ లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నార్ల ప్రసాద్,మామిడిపల్లి శ్రీధర్, కోశాధికారి కోదాటి ప్రవీణ్, సభ్యులు జయప్రకాష్, నరేష్, శేగంటి విక్రమ్, రమణారావు, నటరాజ్, మల్లికార్జున్, రవికుమార్, విజేందర్, కొలిపాక సతీష్,ప్రవీణ్, భూమయ్య, ఏఎన్ఎం స్వప్న, ఆశాజ్యోతి కేర్ టేకర్ జిల్లా అధ్యక్షురాలు మమత పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవ కార్యక్రమం

**టీ మీడియా, ఆగస్టు 4, గోదావరిఖని ప్రతినిధి:**
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన తల్లిపాల వారోత్సవ కార్యక్రమంలో భాగంగా 33 వ డివిజన్ కార్పొరేటర్ దొంత శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కేంద్రంలోని పిల్లలకు అన్నప్రాసనం అక్షరభ్యాసము చేపట్టారు. ఈ తల్లిపాల వారోత్సవాలు ఈనెల 07 తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలకు విశేష స్పందన లభించింది అన్నారు. ఓ బిడ్డను తల్లి ఎలా అయితే చూసుకుంటుందో



అదే మాదిరిగా అంగన్వాడి కేంద్రంలో లోని పిల్లలను అదే మాదిరిగా చూసుకుంటున్నారని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రంలో అన్ని సౌకర్యాలతో పాటు పిల్లలకు, గర్భిణీలకు పౌష్టికాహారం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే మక్కా న్ సింగ్ రాజ్ ఠాకూర్ సహాయ సహకారాలతో అంగన్వాడి కేంద్రాలు ప్రథమ స్థానంలో నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు భాగ్యలక్ష్మి,శ్రీ మాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సి ఈ ఓ సునీత, స్టాఫ్ నర్స్ విజయ, స్వర్ణ ఆశా వర్కర్ సావిత్రి ఆయా సలీమా తదితరులు పాల్గొన్నారు.

## నిబద్ధత గల అధికారి లక్ష్మణ్ నాయక్

- సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్

**టీ మీడియా, ఆగస్టు 4, వనపర్తి బ్యూరో :**
వృత్తి ధర్మాన్ని చిత్త శుద్ధితో అవలంభించిన నిబద్ధత గల అధికారి లక్ష్మణ్ నాయక్ అని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. పాన్గల్ మండల విద్యాశాఖాధికారిగా పద్నాలుగు సంవత్సరాల పాటు పనిచేసి ఇటీవల బదిలీపై రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలానికి వెళ్లిన లక్ష్మణ్ నాయక్ ను సాహితీ కళా వేదిక సభ్యులు ఆదివారం ఆయన నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో విలువల కోసం కట్టుబడి ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రభుత్వ



ఆదేశానుసారం నిజాయితీగా పనిచేసి ఉపాధ్యాయుల అధికారుల ప్రజాప్రతినిధుల మన్ననలు అందుకున్నారని శంకర్ గౌడ్ తెలిపారు. వనపర్తి జిల్లాలో మూడు(పాన్ గల్,వీపనగండ్ల,చిన్నంబావి) మండలాలకు విద్యాశాఖ అధికారిగా సుదీర్ఘకాలం ఆయన పనిచేయడం ఒక చరిత్రగా అభివర్ణించారు. పైరవీలకు,అక్రమ ముడుపులకు, బెదిరింపులకు ఏ మాత్రం లొంగని అధికారిగా ఆయనకు మంచి గుర్తింపు ఉందని శంకర్ గౌడ్ గుర్తు చేశారు. సాహితీ కళా వేదిక ప్రతినిధులు లక్ష్మణ్ నాయక్ ను శాలువా జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్ర శేఖర్, గణేష్, జిసిడివో శుభలక్ష్మి, ఉపాధ్యాయులు భైరోజు చంద్ర శేఖర్, కంటే నిరంజనయ్య, స్వామి, గంధం నాగరాజు, బండారు శ్రీనివాసులు, మోహన్, జగన్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## కురుమూర్తి స్వామినీ దర్శించుకున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**టీ మీడియా, ఆగస్టు 4, వనపర్తి బ్యూరో :**
దేవరకద్ర నియోజకవర్గ శ్రీ శ్రీ వెంకటేశ్వర కురుమూర్తి స్వామినీ దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ మంత్రులు ఎమ్మెల్యేలు తెలంగాణ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్యేలు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి , దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి , నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి , అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ , ఏఐసిసి జనరల్ సెక్రెటరీ వంశీ చందర్ రెడ్డి , జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి , ఎక్స్ ఎమ్మెల్యే సంపత్ కుమార్



, గద్వాల మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ గద్వాల ఇన్చార్జి సరిత , అందరు కలిసి శ్రీ శ్రీ కురుమూర్తి స్వామి ఆలయాన్ని దర్శించుకోవడం జరిగింది. అలాగే సరళసాగర్ ప్రాజెక్టును సందర్శించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ మంత్రులు ఎమ్మెల్యేలు అందరూ కలిసి స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రులు ఎమ్మెల్యేలు ఒకరికి ఒకరు స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకోవడం జరిగింది.

## టిఎల్ఎఫ్ ఆధ్వర్యంలో ఆచార్య జయశంకర్ సార్ జయంతి వారోత్సవాలు

**టీ మీడియా, ఆగస్టు4,ఖమ్మం :**
నెహ్రూ నగర్ టి.ఎల్.ఎఫ్ కార్యాలయంలో ఆచార్య జయశంకర్ సార్ జయంతి వారోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టి.ఎల్.ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెసర జనార్దన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడటంలో జయశంకర్ సార్ పాత్ర కీలకమైంది తెలంగాణ ఉద్యమం పురుడు



పోసుకొని ఉధృతం సాగుతున్న దశలో ప్రత్యేక రాష్ట్ర ఆవశ్యకతను భవిష్యత్తు చరిత్రపై అనేక అనుమానాలు ముసురుకున్నాయి . ఈ నేపథ్యంలో జయశంకర్ సార్ 2004లో తెలంగాణ రాష్ట్రం ఒక డిమాండ్ అనే పుస్తకం వెలువరించారు . తెలంగాణకు దశాబ్ద కాలంగా జరుగుతున్న అన్యాయాలను వివక్షతను ఆ పుస్తకంలో వారు వివరించారు . తన జీవితం గురించి మనం ఎన్ని చెప్పుకొచ్చిన చెప్పుకున్నా "ఒడవని ముచ్చటే" అని మాట్లాడారు . ఈ కార్యక్రమంలో టి.ఎల్.ఎఫ్ రాష్ట్ర సంయుక్త ప్రధాన కార్యదర్శి గంజికుంట్ల గోపినాథ్ , టి.ఎల్.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కోడిరెక్క ఉమా శంకర్ , ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు జంగిపల్లి రవి , ప్రధాన కార్యదర్శి పొదిల చిరంజీవి , సూర్యాపేట జిల్లా ఎన్.ఆర్.హెచ్ , చారుగుండ్ల సాయి జగన్ , సారిక ఉపేందర్ , ఎస్ భార్గవ్ , అవులూరి సందీప్ రెడ్డి , కామర్ శివాజీ తదితర అధ్యాపక మిత్రులు పాల్గొన్నారు

## .బోడపూడి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థినికి ఆర్థిక సహాయం

**టీ మీడియా, ఆగస్టు4,ఖమ్మం:**
బోడేపూడి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు బోడేపూడి.రాజా చల్లగొండ్ల. అభినయశ్రీ అను పేద విద్యార్థి జాతీయ స్థాయిలో కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచినందుకు ఆమెకు తన వంతు సహాయముగా 10,000/-రూపాయలు బహుమతిగా ఇచ్చి ఆమెను అభినందించారు . ఆమె ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆమెకు ముందు ముందు ఎటువంటి సహాయం



అయినా చేస్తానని రాజా ప్రకటించారు . తరువాత మీడియాతో మాట్లాడుతూ రేపు జరగబోయే యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో తనను తన తరుపున పోటీలో ఉన్న కాంగ్రెస్ యువ నాయకులను గెలిపించాలని కోరారు . నాయకులు , మంత్రులు గ్రౌండ్ లెవెల్ లో కష్టపడుతున్న యువకులను చేరదీసి కాంగ్రెస్ పార్టీలో వారి ఎదుగుదలకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో రాజా గారితో పాటు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పాల్గొన్నారు.

## ఆగష్టు 11 నుంచి నామినేషన్ల స్వీకరణ

- 18 న ఎన్నికలు. అదే రోజు సాయంత్రం ఫలితాలు
- ఎన్నికల అధికారి యు.వెంకటయ్య

**టీ మీడియా, ఆగస్టు4, ఖమ్మం:**
తెలంగాణా ప్రభుత్వ డ్రైవర్ల సంఘం ఎన్నికలకు నోటిఫికేషన్ ను ప్రకటించినట్లు ఎన్నికల అధికారి యు.వెంకటయ్య,సహాయ ఎన్నికల అధికారి ఎం.డి.సాబేర్ పేర్కొన్నారు.ఆదివారం ఖమ్మం నగరం లోని సంఘం కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశం లో వారు మాట్లాడుతూ,తెలంగాణ ప్రభుత్వ రాష్ట్ర డ్రైవర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి



జహంగీర్అలీ ఆదేశాల మేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ ను విడుదల చేసినట్లు తెలిపారు. ఈనెల (ఆగష్టు)11 వ తేదీ ఉదయం 10 గంటల నుంచి నామినేషన్లు స్వీకరణ,అదే రోజు సాయంత్రం 5 గంటల లోపు విత్ డ్రా వుంటుందని,సాయంత్రం 5 గంటల తరువాత అధ్యక్ష పోటీలో ఉన్న వారికి గుర్తులు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. 18 వ తేదీన ఆదివారం ఖమ్మం నగరం లోని సంఘం కార్యాలయం లో ఉదయం 9 గంటల నుంచి పోలింగ్ ప్రారంభమై మధ్యాహ్నం 2 గంటల లోపు ముగుస్తుందని,సాయంత్రం 4 గంటల లోపు ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు. ఈ ఎన్నికల లో పోటీ చేసే అభ్యర్థులు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ డ్రైవర్ల సంఘం లో వరుసగా మూడు సంవత్సరాల నుండి సభ్యత్వం పొంది ఉండాలని తెలిపారు. ఎన్నికల పరిశీలకులుగా కేంద్ర సంఘం అధ్యక్షులు ఎం.డి జహంగీర్ అలీ,ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు మల్లేశం హా జరు కానున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికలు శాంతి యుతంగా నిర్వహించడానికి ప్రభుత్వ డ్రైవర్లు అందరూ సహకరించాలని కోరారు. ఎన్నికల నోటిఫికేషన్ సమావేశంలో బి.రామారావు గౌడ్,దాసరి వేణుగోపాల్,కె వెంకటేశ్వర్లు, ఎల్ గంగన్న, బాబురావు, బానోత్ హరి సింగ్,ఎస్ వి ప్రసాద్ ,జి.నాగరాజు, సిహెచ్ నరసింహరావు, జి. సుధాకర్ టి. వెంకటేశ్వర్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి వచ్చిన వారు వనమా శ్రీనివాసరావు భద్రాచలం,జి రాఘవులు, వి. నాగరాజు తదిరులు పాల్గొన్నారు

## సంఘటితంగా ముందుకు సాగాలి: ఆర్జేసి కృష్ణ

**టీ మీడియా,ఆగస్టు 4, ఖమ్మం సిటీ బ్యూరో :**
మున్నూరు కాపు కులస్తులు సంఘటితంగా ముందుకు సాగాలని ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, ఎస్.బి.ఐ.టి., ఆర్జేసి విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ పిలుపు నిచ్చారు. తెలంగాణ రాష్ట్ర 33 జిల్లాల మున్నూరు కాపు ఉద్యోగులు, రైటైర్డ్ ఉద్యోగుల ఈసి సమావేశం హైదరాబాద్ లో ఆదివారం జరిగి%శీ%ది. ఈ సమావేశానికి కృష్ణ అతిథి గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపు కులస్తులు బీసీ కులాల వారిని కూడా కలుపుకొని కులస్తుల అభివృద్ధి




కి పాటుపడాలని సూచించారు. సమస్యలతో వచ్చే ఉద్యోగుల, విశ్రాంత ఉద్యోగుల కు అండగా నిలవాలని సూచించారు. ప్రతీ ఒక్కరూ చైతన్యం పెంపొందించుకుని సామాజికంగా,రాజకీయంగా,ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా ఎదురయ్యే అసమానతలను ఎదురించి ముందడుగు వేయాలని అన్నారు. కులబాంధవులకు తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు ఎల్ల వేళలా సిద్ధంగా ఉంటానని చెప్పారు. అనంతరం సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఘనం గా సన్మానించారు. ఈ కార్యక్రమం లో సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ బాల శ్రీనివాసరావు పటేల్, ఇట్యాల వెంకట కిషన్ పటేల్,జిల్లా అధ్యక్షులు పెదబోయిన నాగరాజు,ట్రెజరర్ అచ్యుత రావు, నాయకులు కర్నాటి సోమయ్య సుధాకర్,రంగా నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే విధంగా సిపిఐ పార్టీ ప్రణాళిక

**టీ మీడియా, ఆగస్టు 4, రామకృష్ణాపూర్:**
క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లోని సీపీఐ పార్టీ కార్యాలయంలో ఆదివారం సిపిఐ పార్టీ నిర్మాణ కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,కార్యవర్గ సభ్యులు కలవేన శంకర్,సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ పాల్గొని పార్టీ ప్రజాసంఘాల శ్రేణులను,నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ



పార్టీ ఆవిర్భవించి డిసెంబర్ 26 వ తేదీనాటికి 100 వ సంవత్సరం లోకి అడుగు పేడుతున్న సందర్భంగా పార్టీ ప్రజాసంఘాల నాయకులు పార్టీ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే విధంగా ప్రణాళిక తయారు చేసుకోవాలని పార్టీ శ్రేణులను కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ పట్టణ కార్యదర్శి మిట్టపెల్లి శ్రీనివాస్,సిపిఐ జిల్లా సమితి సభ్యులు మిట్టపెల్లి పౌల్ ,పెర్క సంపత్, కమలమ్మ ,వనం సత్యనారాయన, నక్క వెంకటస్వామి,మేరుగు రాజేషం,పార్టీ ప్రజాసంఘాల నాయకులు అందరూ పాల్గొనడం జరిగినది.

